
నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 20 మార్చి 2023



ఉపాధికి భరోసా.. ఉద్యోగులకు నిరాశ



- 17 ఏళ్లుగా పనిచేస్తున్నా పేస్కేల్‌కు నోచలే
- జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా నియామకం
- చాలీచాలని వేతనాలు
- పెరుగుతున్న పని భారం
- తెలంగాణొస్తే కాంట్రాక్టు ఉద్యోగులుండరన్న కేసీఆర్
- నేటికీ రెగ్యులర్‌కు నోచని వైనం
- సెర్ప్ ఉద్యోగుల మాదిరే మాకు పే స్కేల్ వర్తింప చేయాలి: లక్ష్మారెడ్డి, ప్రశాంత్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'విద్యా అర్హతలను బట్టి జిల్లా సెలెక్షన్ కమిటీ (డీఎస్సీ) ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉద్యోగులుగా చేరాం. 2006 నుంచి ఈజీఎస్ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయడం వల్ల పేదలకు నేరుగా ఆర్థికసాయమందుతోంది. మాపై పని భారం పెరిగింది. మా జీతభత్యాలు పెరగలేదు. 17 ఏళ్లుగా పని చేస్తున్న మమ్ముల్ని రెగ్యులరైజ్ చేస్తరనే ఆశతో ఉన్నాం. సెర్ప్ ఉద్యోగులకు పే స్కే ప్రకటించిన ప్రభుత్వం మాకు కూడా పే స్కేల్ వర్తింప చేసి ఆదుకోవాలి' ఇదీ..! మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎపీఓ, ఈసీ, జేఈ, టీఎ, సీఓల ఆవేదన. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు ఏడాదికి వంద రోజులు పని కల్పిస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో అదనపు ప్రోగ్రాం ఆఫీసర్ (ఎపీఓ), ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్ (ఈసీ), జూనియర్ ఇంజనీర్(జేఈ), టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ), కంప్యూటర్ ఆపరేటర్(సీఓ)లు పని చేస్తున్నారు. వీరిని 2006 సంవత్సరంలో ఆయా పోస్టులకు విద్యా అర్హతల్ని బట్టి జిల్లా సెలెక్షన్ కమిటీ (డీఎస్సీ) ద్వారా నియామకం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3874 మంది ఉపాధి హామీ పథకంలో పనిచేస్తు న్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో 450 మంది ఉద్యోగులున్నారు.

17 ఏళ్లుగా ఎదురుచూపు

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులంటూ ఎవరూ ఉండరని కేసీఆర్ చెప్పారు. రాష్ట్రం సిద్ధించి 8 ఏళ్ల గడుస్తుంది. ఇప్పటికైనా తమకు పే స్కేల్ వర్తింప చేసి ఆదుకుంటారనే ఆశతో ఉపాధి హామీ ఉద్యోగులు ఉన్నారు. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలిచ్చారు. పలు రూపాల్లో ఆందోళనలు చేశారు. ఏనాడైనా ప్రభుత్వం ఉపాధి హామీ ఉద్యోగుల్ని గుర్తించి పే స్కేల్ ఇస్తారనే నమ్మకంతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు శనివారం పే స్కేల్ ప్రకటించింది. ఒకే శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులకు వర్తింప చేయకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి హామీ పథకం అమల్లో తెలంగాణ ప్రభుత్వానికి నాలుగు సార్లు జాతీయ అవార్డులు తీసుకువచ్చారు. ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ పనిచేస్తున్నారు. అనేక పథకాల్ని తీసుకొచ్చిన ప్రభుత్వం టార్గెట్ పెట్టి పనిచేయిస్తున్నా రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు, మానసిక వత్తిళ్లకు తట్టుకుని పనిచేస్తున్నారు. కరోనా సమయంలో ప్రజలకు పని కల్పించాలనే లక్ష్యంతో పనిచేశారు. అలా పనిచేసిన ఉద్యోగుల్లో రాష్ట్రంలో 20 మంది వరకు కనోనా భారిన పడి చనిపోయారు. వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. రెగ్యులరైజ్‌కు నోచుకోకపోవడం, పే స్కేల్ లేకపోవడంతో ఉపాధి ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు. కుటుంబాలు గడవక అప్పుల పాలవుతున్నారు. వత్తిళ్ల వల్ల అనారోగ్యం పాలవుతున్నారు. రాజకీయ నాయకుల వేధింపులు, జోక్యం చేసుకోవడం వల్ల ఏవైన పొరపాట్లు జరిగితే ఉద్యోగులే బలవుతున్నారు.

పెరిగిన పని భారం.. పెరగని జీతభత్యాలు

ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాల్ని అమలు చేస్తున్నారు. జాబ్‌కార్డులున్న కూలీలకు పని కల్పించడంతో మొదలైన ఈ పథకం మిషన్ కాకతీయ చెరువుల పూడిక తీత, సీసీ రోడ్లు, అంతర్గత రోడ్లు, రైతు వేదికలు, వైకుంఠదామాలు, హరితహారం కింద మొక్కల పెంపు, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణాలు, రైలు కళాలు, చెత్త డంపింగ్ యార్డులు, నీటి తొట్లు, పేద రైతుల భూముల్లో కందకాలు పోయడం, చెట్ల తొలగింపు వంటి అనేక పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ ఉపాధి హామీ సిబ్బంది, ఉద్యోగుల ద్వారానే జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో రాష్ట్రానికి అవార్డులు, గుర్తింపు తెస్తూ క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రం జీతాలు పెరగట్లేదు. 2006లో ఇచ్చిన రూ.2 వేల పెట్రోల్ అలవెన్స్ 2023లో కూడా అంతే చెల్లిస్తున్నారు. జీతాలు కూడా రూ.15-18 వేల మధ్యనే ఉన్నాయి. పనికి దగ్గట్టుగా వేతనాలు పెంచాలని కోరుతున్నారు.

సెర్ప్ ఉద్యోగుల మాదిరి మాకూ పే స్కే వర్తింప చేయాలి



ఒకే శాఖ పరిధిలో పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేసినట్లుగానే ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా పే స్కేల్ వర్తింప చేయాలి. సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం సంతోషం. అదే మాదిరి ఉపాధి హామీ ఉద్యోగుల్ని కూడా తమ బిడ్డలుగా బావించి వెంటనే పే స్కేల్‌ను అమలు చేయాలి. ఇప్పటికే తమ సమస్యలపై పలు రూపాల్లో ప్రభుత్వం దృష్టికి తెచ్చాం. వినతి పత్రాలిచ్చాం. పే స్కేల్ కోసం ఉపాధి హామీ పథకం మంత్రితో పాటు మంత్రులందర్నీ కలిసి విన్న విస్తాం. ఆకలి, ఆర్థిక ఇబ్బందులతో 17 ఏళ్లుగా పనిచేస్తున్న మాకు పే స్కేల్ వెంటనే వర్తింప చేయాలి.

- లక్ష్మారెడ్డి, జేఏసీ కో చైర్మన్

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సెర్ప్ ఉద్యోగుల మాదిరి మాకు కూడా పే స్కేల్ వర్తింప చేయాలి. రాష్ట్రంలో 3874 మంది ఉద్యోగులం ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నాం. ఏనాడైనా ప్రభుత్వం గుర్తిస్తుందనే ఆశతో ఇన్నాళ్లుగా పనిచేస్తున్నాం. ఇస్తున్న జీతాలతో మా కుటుంబాల్ని నడపడం కష్టంగా మారింది. ఈ నెల ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదు. పెట్రోల్, ఇతర నిత్యవసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వం మా పట్ల సానుకూలంగా ఆలోచించి వెంటనే పే స్కేల్ వర్తింప చేయాలి.

- ఎస్. ప్రశాంత్, టెక్నికల్ అసిస్టెంట్, సంగారెడ్డి

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు



నవతెలంగాణ- కొల్చారం

ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం అన్నారు. నిజాంపేటలో ప్రారంభమైన యాత్ర అన్ని మండలాలకు తిరుగుతూ ఆదివారం సాయంత్రానికి కొల్చారం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. రోజు రోజుకు నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్ ధరలు పెరుగుతున్నాయన్నారు. ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ, నాయకులు లక్ష్మణ్, నర్సింలు రైతులు పాల్గొన్నారు.

పద్య సాహిత్యం అవసరం

నవ తెలంగాణ - సిద్దిపేట



శతక పద్యాలు సమాజంలో ఉన్న నీతిని బోధిస్తాయని, పద్య సాహిత్యం అవసరమని జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షులు ఐతా చంద్రయ్య అన్నారు. పట్టణంలో జాతీయ సాహిత్య పరిషత్ కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ప్రముఖ అవధాని బండకాడి అంజయ్య గౌడ్ రచించిన శ్రీ రేణుకోదాహరణం పుస్తక పరిచయ కార్యక్రమం సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ పద్య సాహిత్యం నేడు ఎంతో అవసరమని, మాత్రానుగుణమైన రచనలు సాహిత్య చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోతాయని అన్నారు. గత మూడు దశాబ్దాలకు పైగా సిద్దిపేటలో జాతీయ సాహిత్య పరిషత్ సాహిత్య కృషి చేస్తూ, 300కు పైగా పుస్తకాలను సంస్థ ద్వారా ప్రచురించడం జరిగిందని అన్నారు. నేటి యువత సాహిత్యం వైపు దృష్టి సారించాలని, నూతన ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎన్నవెల్లి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, బస్వ రాజ్ కుమార్, గంగాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావుకు రుణపడి ఉంటాం



నవ తెలంగాణ - సిద్దిపేట

సెర్ప్ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ వర్తింప చేస్తూ, ప్రభుత్వం జీవో జారీ చేసిన నేపథ్యంలో సిద్దిపేట నియోజక వర్గానికి చెందిన ఆ సంస్థ ఉద్యోగులు మంత్రి హరీశ్ రావుని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. తమకు కొత్త పే స్కేల్ వర్తింప చేయడంలో, జీవో జారీ చేయడంలో కీలకంగా పని చేసిన మంత్రి హరీశ్ రావు, సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం సహానిధి పేదలకు వరం



నవతెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ సహానిధి వరం లాంటిదని గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. శనివారం కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామం చెందిన వరుణ్‌కు రూ.24 వేల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలో పేదలకు ఏ కష్టాలు రావద్దని భావిస్తున్నారన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల కృషితో గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. పేదల కష్టాలను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకుంటుందని ఆయన చెప్పారు. పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన అన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలో మాల, మాదిగ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు. డప్పు చప్పులతో మహిళలు నెత్తిన బోనంతో అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయానికి చేరుకొని, నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామస్తులు సంతోషంగా మెదలాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కుల సంఘాల అధ్యక్షులు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు జీవాలు మృతి



నవతెలంగాణ కొండపాక

పిడుగుపాటుకు మూడు గేదెలు మృత్యువాత పడ్డ సంఘటన మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో శనివారం రాత్రి చోటు చసుకుంది. ఆ గ్రామానికి చెందిన తలమైన వెంకటమ్మ ఇంటి సమీపంలో కట్టేసిన మూడు దుడ్డలు పిడుగుపాటుకు మృతి చెందాయి. వాటి విలువ రూ.60 వేలు ఉంటుందని బాధితురాలు వాపోయింది. ప్రభుత్వం పరిహారం అందించి బాధితురాలని ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ ప్రభుత్వాన్ని కోరారు.

మెటల్ కుంటలో సీసీరోడ్డు పనులు



నవ తెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మెటల్‌కుంటలో ఆదివారం సర్పంచ్ పీటర్ రాజు రూ.15 లక్షలతో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. 5, 6, 9వ వార్డులలో సీసీరోడ్లు నిర్మిస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామ నాయకులు రాజి రెడ్డి, వెంకటేష్, వార్డ్ మెంబర్లు ప్రవీణ్, షరీఫ్, కాలెబ్ ఉన్నారు.

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద విధానాలను ఎండగడతాం

- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు
- జనచైతన్య యాత్రల బుక్ లెట్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

బీజెపి-ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలను ఎండగడతామని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర చేపట్టామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో చుక్క రాములు జనచైతన్య యాత్రల బుక్ లెట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ మార్చి 24న నిజామాబాద్లో యాత్ర ప్రారంభానికి సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ యాత్ర నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ మహబూబ్నగర్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్, హైదరాబాద్ జిల్లాల గుండా ప్రయాణించి మార్చి 29న హైదరాబాదులో ముగుస్తుందని తెలిపారు. ముగింపు సభకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ హాజరవుతున్నారని తెలిపారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే ఉద్దేశంతో ఈయాత్ర జరుగుతున్నదన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రమాదకరమైన సిద్ధాంతాలు, ప్రజల మధ్య పెడుతున్న మత చిచ్చు రాజేస్తుందన్నారు. దేశ సమైక్యతను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తున్నదని విమర్శించారు. న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తిని ధ్వంసం చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తున్నదని చెప్పారు. బీజేపీ మతోన్మాద వైషమ్యాలను పెంచిపోషిస్తున్నదని చెప్పారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళల మీద దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలో ఉంటూనే ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజికన్యాయం, ఫెడరలిజంపై దాడి చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. లౌకికత్వం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు ప్రజలు ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శివర్గ సభ్యులు బి.మల్లేశం, కె. రాజయ్య మానిక్, బి. రామచందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు వీడనాడాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం



మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు వీడనాడాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ తెలిపారు. బొల్లారంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం కార్మికుల సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జే.మల్లికార్జున్ హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో లక్షలాది మందితో మజ్దూర్, కిసాన్ సంఘర్ష ర్యాలీ, మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. మోడీ ఇప్పటికైనా ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు పరిష్కారం కావట్లేదన్నారు. కనీసం చర్చ కూడా రావట్లేదన్నారు. మోడీకి కార్పొరేట్లు కావాలి తప్ప కార్మికులు, కర్షకులు అవసరం లేదన్నారు. లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్‌కోడ్లను పెట్టుబడిదారుల కోసమే తెచ్చారన్నారు. కార్మికుల కోసమైతే కార్మిక సంఘాలతో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. కనీసం చర్చకు కూడా ముందుకు రావడం లేదన్నారు. లేబర్ కోడ్‌లు అమలైతే దేశంలో 90 శాతం కార్మికులు నష్టపోతారన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలన్నారు. రూ.7 వేల కనీస వేతనం ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వారానికి ఐదు రోజుల పని, రోజుకు 7 గంటల పని అమలు చేయాలన్నారు. రైతంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర, సబ్సిడీలు, రుణాలు ప్రోత్సహించాలన్నారు. రైతు ఆత్మహత్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూలీరేట్లు పెంచాలన్నారు. ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలన్నారు. సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారని, ప్రజల మధ్య చీలికల తెస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, జిల్లా కమిటీ నాయకులు నాగేశ్వరరావు, నాయకులు ముత్యాలు, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,చంద్రశేఖర్, నర్సింగరావు, సుజాత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం

రాష్ట్ర ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కేసీఆర్ ప్రభుత్వం త్వరలోనే బుద్ధి చెప్తామని రాష్ట్ర ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్ అన్నారు. ఆదివారం నారాయణరావుపేట మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీలను నిరసిస్తూ సీఎం కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే రాష్ట్ర వచ్చాక ఎంతో ప్రతిష్టతో ఉన్న టిఎస్పిఎస్సిని కల్వకుంట్ల కుటుంబానికి దారాదత్తం చేసుకుని గ్రూప్ వన్ పేపర్‌తో సహా మరెన్నో పేపర్లు లీక్ చేయించిన ఘనత కేసీఆర్, కేటీఆర్‌కు దక్కిందన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ తప్పుని, దీనికి నైతిక బాధ్యత వహించి కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేయాలన్నారు. ప్రశ్నాపత్రాలు లీక్ కావడం వల్ల విద్యార్థులు నిరుద్యోగులు మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బిట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రాజేశం గౌడ్, రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, బండి శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

అగ్నిగుండాల వారానికి భారీగా భక్తజనం

నవ తెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం చివరి వారం కావడంతో సందర్శకులు భారీ సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ఓడిబియ్యం. అభిషేకం, అర్చన బోనాలు సమర్పించి పూజలు చేశారు. గుట్టపైన గల రేణుక ఎల్లమ్మ కు బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఏర్పాట్లను పాలక మండలి సభ్యులు ఆలయ ఈఓ బాలాజీ, ఏఈఓ వైరాగ్యం అంజయ్య, ఆలయ అధికారులు పరిశీలించగా, ఎస్ఐ చంద్రమోహన్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అగ్నిగుండాలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో చివరి ఘట్టం అగ్ని గుండాలకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ తోట బావి ప్రాంగణంలో అగ్ని గుండాలను నిర్వహించే ప్రాంతాని మెరంపోసి చదును చేశారు. ప్రాంగణాన్నికొబ్బరి, మామిడి ఆకులతో అందంగా అలకరించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండ గ్రీల్స్ ఏర్పాటు చేశారు.

అర్హులైన ప్లాట్ల యజమానులకు న్యాయం



నవ తెలంగాణ-పటాన్‌చెరు

వివాదాస్పదంగా ఉన్న బంగారుగడ్డ అర్హులైన ప్లాట్ల యజమానులకు న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం పటాన్ పట్టణంలోని ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బంగారుగడ్డ ప్లాట్ల యజమానుల సమావేశం నిర్వహించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్లాట్ల అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1981 నుండి 1984 సంవత్సరాల మధ్య పటాన్ చెరు పట్టణ పరిధిలోని బంగారుగడ్డ ప్రాంతంలో నారాయణరావు లేఔట్ లో కొనుగోలు చేసిన ప్రతి ప్లాట్ ఓనర్ కి సంపూర్ణ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలు, సందేహాలకు తావు లేదని తెలిపారు. గతంలో గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం లేఅవుట్ తయారు చేసి విక్రయాలు చేశారని, ప్రస్తుతం పటాన్ చెరు పట్టణం జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నందున హెచ్ఎండిఏ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. అదే విధంగా మొత్తం ప్లాట్ల యజమానులలో 40 శాతం మాత్రమే ప్రస్తుతం ముందుకు వస్తున్నారని, మిగతా వారి విషయంలోనూ అసోసియేషన్ ప్రతినిధులు చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భూములను లే అవుట్ కు విక్రయించిన రైతులకు తిరిగి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వకూడదని రెవెన్యూ అధికారులను ఇటీవల ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, రాజన్ సింగ్, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అస్తమించిన డీడీఎస్ దిగ్గజం సతీష్

నిత్య చైతన్యశీలుడు ప్రజల పక్షపాతి ఇకలేరు

నవతెలంగాణ జహీరాబాద్

దేశ విదేశాల్లో గ్రామీణ దళిత నిరక్షరాశ్యులను మట్టిలో మాణిక్యాలుగా మార్చి నిరూపించిన డీడీఎస్ దిగ్గజం పీవీ సతీష్ ఇకలేరు. అనేక ఉద్యమాల దిక్సూచి, నిత్య చైతన్య శీలుడు, ప్రజల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా మహిళల ఆర్థిక సాధికారతను సాధించుటకు ఎన్నో మహిళా సంఘాలను స్థాపించి చైతన్యం తీసుకొచ్చి బతుకుల్లో మార్పు తెచ్చిన కృశీవలుడు పి.వి.సతీష్ మృతి చెందినట్లు డీడీఎస్ సంఘం నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో గత 15 రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు. ఆయన పుట్టుక మైసూర్ బ్రాహ్మణ కుటుంబంలో అయినప్పటికి సాదాసీదా జీవనాన్ని కొనసాగించాడు. ఆయన అణిచివేయబడ్డ దళిత మహిళల కోసమే తన జీవితాన్ని దారపోశారు. హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రంలో డైరెక్టర్‌గా పని చేస్తూ రాజీనామా చేసి, అనేక పెద్ద పెద్ద కొలువులు వస్తే వదులుకొని పేదల జీవితాల్లో వెన్నెల చూడాలని ఆశించి జహీరాబాద్ ప్రాంతాన్ని ఆయన దత్తత తీసుకున్నారు. అనేక పోరాటాలకు సమర శంఖం పూరించారు. కోడళ్లను అణిచివేస్తున్న అత్తలపై తిరుగుబాటు చేయడానికి అత్తాకోడలు సంఘాలను స్థాపించి చైతన్యం



నింపారు. ఆయన ప్రజల కోసమే బతికారు. ఆయనకు కుటుంబమే లేదు. ప్రజలే తన కుటుంబం అనుకున్నారు. నేడు జహీరాబాద్ ప్రాంతవాసులంతా ఆయన కుటుంబ సభ్యులే. ఆయన జ్ఞాపకార్థం మాచునూర్‌లో గల పచ్చసాల ప్రాంతంలో, స్థూపాన్ని నిర్మించి దానికి రణభూమి లేదా సతీష్‌ఘాట్ అని పేరు పెట్టాలి. నేడు అస్తమించిన ఆయన సేవలు చిరస్మరణీయంగా జహీరాబాద్ ప్రాంతమే కాకుండా యావత్ మహిళా లోకానికి వెలుగునిస్తూనే ఉంటాయి. ఆయన మరణించలేదు. మరణించి మనలో జీవిస్తూనే ఉంటారని డీడీఎస్ సంఘాల మహిళలు, లీడర్లు కంటతడి పెడుతున్నారు.

మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ కొమురవెల్లి



కొమురవెల్లి మల్లన్నను హైకోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీమంత్రి కొండా సురేఖ ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాలాజీ, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) మహేందర్ ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్ నగర్ కు చెందిన రవికుమార్ మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేసింది. ఆదివారం తన నివాసంలో రవికుమార్ కుటుంబీకులకు ఎమ్మెల్యే ఎల్ఓసి అనుమతి పత్రాలను అందజేశారు. ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అండగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహించలేని ప్రభుత్వం గద్దె దిగాలి

నవ తెలంగాణ జహీరాబాద్




పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన అధికార పార్టీ అధికారంలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి.నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ర్యాలీ నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహం మెయిన్ రోడ్డు జహీరాబాద్ దగ్గర నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కొంత మంది స్వార్థ పరుల మూలంగా ప్రశ్న పత్రాలు లీక్ జరిగిందన్నారు. సిట్టింగ్ జెడ్జితో విచారణ జరిపించాలన్నారు. దోషులను శిక్షించాలన్నారు. చేతగాని ముఖ్యమంత్రి, మంత్రులు పదవికి రాజీనామా చేయాలన్నారు. ఎనిమిది పది సంవత్సరాలుగా ఉద్యోగ నోటిఫికేషన్ లేదు,పరీక్ష రద్దు కావడంతో 8 సంవత్సరాలుగా కోచింగ్ తీసుకుంటు నిజాయితీగా పరీక్షా రాసిన విద్యార్థులకు అన్యాయం జరిగింద న్నా రు. కొందరు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడుతున్నారన్నారు. జహీరాబాద్ ,మొగుడం పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహ్మద్ మాక్సుద్ అహ్మద్, ఎస్సీ సెల్.వైస్ చైర్మెన్ భీమయ్య కో అప్షన్ సభ్యులు హర్షద్ పటేల్, అక్బర్ హుస్సేన్, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్రాంరెడ్డి, మొయిజ్, నాసురుల్లాఖాన్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్, జెహెర్, బాబులు, నగేష్, సుధాకర్ గోపాల్, నిజాం, రూప్ సింగ్, ఈశ్వర్, సుధాకర్, సంగారెడ్డి నాగిరెడ్డి, పాషాపటేల్, రాజు స్వామి,హెూతి శ్రీనివాస్, జైపాల్ పాల్గొన్నారు.


బీజేపీ బగావో.. దేశ్‌కో బచావో

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు

నవతెలంగాణ-జహీరాబాద్



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీని గద్దదింపక తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణములోని సుబాస్ గంజ్ లో సీపీఐ పార్టీ బైరంగా సభకు ముఖ్య అతిధి గా పాల్గొనీ జాతీయ సమితి సభ్యులు , సీపీఐ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఇటీ.నర్సింహ ,సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జెలలొద్దిన్ లతో కలిసి మాట్లాడారు. బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం మొండి వైఖరి ప్రమాదకరంగా మారిందన్నారు. దేశంలో పేద ప్రజల నడివిరిస్తూ ప్రజలపై పెను భారాలు మోపుతుందని ఆదని అంబానీ లకు అడుగులకు మాడుగులు వత్తుతూ, సామాన్య మధ్యతర్గతి ప్రజలపై పెట్రోల్.డీజిల్.వంట గ్యాస్ ధరలు పెంచుతూ ప్రభుత్వా రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నా అన్నారు. బీజేపీ కు ఆటవు భారతకు బచావ్ అను నినాదంతో కార్యరమలను కొనసాగిస్తామన్నారు. వివిధ పార్టీల నాయకులు ఇర్ఫాన్, ఎండి ఖలీల్, తాజొద్దీన్, అజీం, ఇస్మాయిల్ సాంబశివరావు సమక్షంలో సీపీఐలో చేరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మహిఉద్దీన్, సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి అజారొద్దీన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అఫ్జల్ మియా, మైనొద్దీన్‌చ ఆనంద్, మైబూబ్, జాంగీర్, విశ్వనాత్, మొగులయ్య, శంకర్, రూబినా, సుశీల, పూజ, రుక్మిణి పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి



నవ తెలంగాణ-కొమురవెల్లి

మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుడిగే గురువయ్య గౌడ్ డిమాండ్ చేశారు. పరీక్ష పత్రాల లీకేజీని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రసులబాద్ చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేసిందన్నారు. ఇందులో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ కేటీఆర్ రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో బుడిగే ఐలేని గౌడ్,చింతల పరుశరాములు,మెరుగు రమేష్ ,కనకయ్య ,స్వామి,ఎండీ వైద్, దుంబాల శ్రీకాంత్, నర్సింలు, ఏర్పుల కృష్ణ, శేఖర్, ఎర్రోళ్ల యాదయ్య, బాల్ నర్సు . అంజి, కొమ్ము కనకయ్య, చంద్రం. తదితరులు పాల్గొన్నారు

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

మూడు రోజులుగా వడగండ్లను కుమ్మరించడంతో ఉల్లి, టమాట, వంకాయ, జొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఉమ్మడి మెదక్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వట్‌పల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అల్లాదుర్గం నుండి రాయికోడు వరకు రోడ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు. దుద్యాల రోడ్డు కంకర వేసి బీటీ వేయకుండా వదిలిపెట్టడంతో రహదారిపై వాహనాలను నడపాలంటే ప్రయాణికులు భయం గుప్పిటో పెట్టుకొంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అందోల్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తానన్నారు. సంగమేష్, అరవిందు తదితరులు ఉన్నారు.

న్యామతాబాద్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవ తెలంగాణ-న్యాల్‌కల్

న్యామతాబాద్‌లో ఆదివారం సర్పంచ్ సరిత దేవదాస్ సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో 200 మీటర్ల సీసీరోడ్డు నిర్మిస్తామన్నారు. ఉప సర్పంచ్ మల్లికార్జున్, గ్రామ సీనియర్ నాయకులు అప్పారావు పాటిల్, పాండుపటేల్, శ్రీనివాస్‌రెడ్డి, సంగారెడ్డి, రామ్‌రెడ్డి, కిష్టారెడ్డి, జగనాథ్ రెడ్డి, వార్డ్ మెంబర్ నరసమ్మ చంటి పాల్గొన్నారు.

యువత క్రీడల్లో ముందుండాలి



నవతెలంగాణ- కొండాపూర్

యువత క్రీడల్లో ముందుండాలని పట్నం మాణిక్యం అన్నారు. పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్కాపూర్ చింతల్ ఎక్స్ రోడ్ గ్రౌండ్‌లో క్రికెట్ మ్యాచ్ ప్రారంభించారు. అంతకుముందు సంగారెడ్డి బైపాస్ బసవేశ్వర చౌక్ నుంచి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. మల్కాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు. ఈ టోర్నమెంట్లో 38 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గంగా నర్సరీ ఎండి ఐసీ మోహన్, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, బీర యాదవ్, ప్రేమానందం, పవన్ కుమార్ పాల్గొన్నారు.

గోమాతకు కన్నీటి వీడ్కోలు



నవతెలంగాణ-రాయి కోడ్

మండల పరిధిలోని శంశొద్దీన్‌పూర్ గ్రామంలోని మల్లికార్జునస్వామి దేవాలయానికి చెందిన ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. ఆవుతో గత కొన్ని ఏళ్ల నుంచి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ గ్రామస్తులు శాస్త్రయుక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బాలాజీ నరసింహులు, నాగభూషణం, రాములు, స్వామి, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

వీవీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్‌కు చెందిన రజాక్ అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ వీవీఆర్ ఫౌండేషన్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని బాధితుడి భార్య మల్లీశ్వరికి అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, యువత నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి , రవితేజ, సతీష్ ,సురేష్, మహేష్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవ తెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండలం సింగూర్ గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఒకచోట కలిశారు. ఉపాధ్యాయులకు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. 20 సంవత్సరాల తర్వాత కలవడం తమకు ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు.

మిత్రుడి కుటుంబానికి సాయం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని సూరంపల్లి గ్రామానికి చెందిన తాటి రాజు ఇటీవల మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. పదో తరగతిలో కలిసి చదువుకున్న మిత్రులు ఆదివారం 50 కేజీల బియ్యం, రూ.24,500 నగదును అందజేశారు. మిత్రులు రాజు తల్లికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్, కర్ణాకర్, క్రాంతి, నాగరాజు, సాయి చరణ్ తుపాట తదితరులు పాల్గొన్నారు.

పేరుకే సన్న బియ్యం

దొడ్డు బువ్వ.. నీళ్లచారు



నవ తెలంగాణ వట్‌పల్లి

సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులే విద్యను అభ్యసిస్తుంటారు. వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యను బలోపేతం చేసేందుకు అన్ని హంగులతో కూడిన వసతి గృహాలను నిర్మించినప్పటికీ వార్డెన్లు అందుబాటులో ఉండకుండా ఎక్కడో ఉంటూ రెండు మూడు రోజులకు ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి వెళుతుంటారు. మండలంలోని దేవునూరు గ్రామంలో బాలుర వసతి గృహాన్ని అన్ని హంగులతో నిర్మించడం తో సుమారు 40 మంది విద్యార్థులు వసతి గృహంలో నివసిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. విద్యార్థులతో పాటు వసతిగృహములోనే ఉండకుండా వసతి గృహ వార్డెన్ నర్సింలు మాత్రం మూడు రోజులకు ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి వెళుతుంటారు తప్ప వసతి గృహంలో ఉండడం లేదు. విద్యార్థులకు మేనూ ప్రకారం భోజనాన్ని ఇవ్వాల్సి ఉండగా అందుకు భిన్నంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్నారు. 40 మంది విద్యార్థులకు ఆదివారం మధ్యాహ్నం సుమారు 20 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. విద్యార్థులకు మేనూ ప్రకారం అన్నంతో పాటు చికెన్ కర్రీ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ దొడ్డు బువ్వ నీళ్ల చారు మాత్రమే వడ్డిస్తున్నారు. వార్డెన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వచ్చి పోతుంటే అడిగే వారే లేరు. రెండు సంవత్సరాలుగా వసతి గృహంలో కుక్కర్ లేకపోవడంతో వసతి గృహంలోని కమాటిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తితోనే కుక్కర్ పనులను చేయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

శ్రామిక్ విజ్ఞాన కేంద్రంతో ఉపయోగం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆటపాటలతో చదువు నేర్పించేందుకు పిల్లలకు స్థానిక శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని బాల సాహితీవేత్త వీఆర్‌శర్మ అన్నారు. ఆదివారం శ్రామిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా బడీడు పిల్లలకు హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నో పిల్లల కథలు, కవితలు, నవలలు రచించిన ప్రముఖ బాల సాహితీవేత్త వీఆర్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పిల్లల కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని రెగ్యులర్‌గా నిర్వహిస్తున్న శ్రామిక్ విజ్ఞాన కేంద్రాన్ని అభినందించారు. పిల్లలతో ఆనందంగా పాడుకునే ఎన్నో చక్కని పాటలు ఆయన పాడించారు. చిన్ని చిన్ని కథలు వాయించారు. కథలు చెప్పించారు. ఉల్లాసంగా ఉత్సాహంగా హ్యాపీ సండే జరిగింది. కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ దనదుర్గ, ఆకాశవాణి పిల్లల ప్రేమికురాలు ప్రమీల, టీచర్ పద్మ హాజరయ్యారు. కార్యక్రమానికి శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్టీ మరియు మన లైబ్రరి వ్యవస్థాపకురాలు డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ కె.శివ బాబు, మేనేజింగ్ ట్రస్టీ బి. రాంచందర్, విజ్ఞాన కేంద్రం సభ్యులు బి శ్రీనివాస్,శ్వేత, రాజేష్ , సంజన, ప్రజ్ఞ తదితరులతో పాటు పిల్లలు పాల్గొన్నారు.

స్వశక్తితో మహిళలు రాణించాలి

ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-జిన్నారం

స్వశక్తితో మహిళలు రాణించాలని పటాన్‌చెరువు నియోజకవర్గ శాసనసభ్యులు మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిన్నారంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళా మణులందరికీ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూధన్ రెడ్డి సతీమణి కల్పన ముఖ్య అతిథులుగా హాజరై సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని కుటుంబాన్ని గొప్పగా నడిపే శక్తి యుక్తులు ఉన్న మహిళా మణులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. మహిళా సాధికారిక లక్ష్యంగా జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ ద్వారా సొంత నిధులతో మహిళలకు చేయూతనిచ్చే కుట్టు శిక్షణ శిబిరం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మండల కేంద్రంలో గత మూడు నెలలుగా సుమారు 44 మంది మహిళలకు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ ద్వారా కుట్టు మిషన్ శిక్షణ అందించి స్వయంగా ఎమ్మెల్యే దంపతులు సర్టిఫికెట్లు అందించి మహిళలను ప్రోత్సహించడం పట్ల శిక్షణ ముగించుకున్న మహిళా మణులు అందరూ సంతోషంగా ఎమ్మెల్యే దంపతులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ ,గూడెం మధుసూదన్ రెడ్డి సతీమణి కల్పన,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, సర్పంచులు శివరాజ్, ఖదీర్, నరేందర్, కృష్ణ, ఉపసర్పంచ్ సంజీవ, రామకృష్ణ, భీమ్రావు, శ్రీధర్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మేంద్ర గౌడ్, రవీందర్ సార్, వడ్డే రాము, సురేందర్ రెడ్డి, ప్రభాకర్, ఆదర్శ్, మల్లేష్, నిఖిల్ గౌడ్, గోపి గౌడ్, మోహన్, బిక్షపతి, మహేష్ యాదవ్, ఉచిత కుట్టు శిక్షణా శిబిరం నిర్వాహకురాలు లతా బృందం పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న ఢిల్లీలో మజ్దూర్, కిసాన్ సంఘర్షన ర్యాలీ

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య



నవతెలంగాణ-గుమ్మడిదల

ఏప్రిల్ 5న ఢిల్లీలో మజ్దూర్, కిసాన్ సంఘర్ష ర్యాలీ నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య తెలిపారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతం సీఐటీయూ ఆధ్వర్యంలో కమాన్ వద్ద సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ఢిల్లీలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక, ప్రజా, కర్షక వ్యతిరేక విధానాలను మోడీ విడనాడాలని డిమాండ్ చేశారు. తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కోరారు. మతోన్మాద విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీధర్ రావు, వెంకటేష్ గౌడ్, వీరేశం, హుస్సేన్ ,రవి, గోపాల్ రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.







జిన్నారంలో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జిన్నారం ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, సొలక్పల్లి సర్పంచ్ ,జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో ఆదివారం భారీగా కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను ఊరేగించి జిన్నారం ప్రధాన రహదారిపై దహనం చేశారు. పేపర్ లీకేజీ ఘటన నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఎంపీపీ ఉపాధ్యక్షులు గం రమేష్, సొలక్పల్లి సర్పంచి దాసరి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నారాయణఖేడ్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా పట్లోల సంజీవరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతను పక్కదోవ పట్టించడం తగదని హెచ్చరించారు. పి.సుధాకర్ రెడ్డి జిల్లా నాయకుడు, మండలం అధ్యక్షుడు నర్సిములు మాజీ సర్పంచ్, పట్టణ అధ్యక్షుడు పండరి రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్ సర్పంచ్ లు గుండెరావ్ పాటిల్, కాషాయ్య, అనిల్ పాటిల్, బ్రహ్మానంద రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్ శంకర్ సెట్, హన్మడ్లు, లింగారెడ్డి ఎంపీటీసీ, వినోద్ పటేల్ జెడ్ హెచ్ పి పార్లమెంట్ మాజీ అధ్యక్షులు, పిఎసిఎస్ చెర్మన్ లు అశోక్ రెడ్డి, శ్రీకాంత్ లు,మాజీ ఎంపీటీసీ లు, మాణిక్ గౌడ్, మాణిక్య ,పత్రి జ్ఞానేశ్వర్, అంజయ్య, రాంచందర్, నారాయణ,యాదవ్ రెడ్డి, ఈశ్వరప్ప, లక్ష్మి సంజీవ్ పటేల్, మాజీ సర్పంచ్ లు, యేసు, మతిన్, జైపాల్, కిషన్, శంకర్, శ్రీకాంత్ రెడ్డి జ్ఞానేశ్వర్, పాటిల్, అంజన్న ,నారాయణ జాదవ్ ,లోకేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బి రాజు, చందర్, గోపాల్, గోవింద్ నాయక్,సుభాష్ గౌడ్, హన్మ రెడ్డి, వెంకట్ రెడ్డి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ శివరాజ్, భూమన్న, పండరి, ఉషయ్య, సాయిలు, యాద్దుల్ ఖురేషి, చందర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ కొండపాక : విద్యార్థుల జీవితాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు అన్నారు. ఆదివారం టీపీసీసీ పిలుపుమేరకు రవీంద్ర నగర్ ఎక్స్ రోడ్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుకుంటోందన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ దారుణమన్నారు. తెలంగాణ వస్తే ఇంటి ఇంటికి ఉద్యోగాలు వస్తాయని చెప్పి ఓట్లు వేయించుకున్న ప్రభుత్వం నేడు మాట మార్చిందన్నారు. విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కుకునూరుపల్లిలో పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. సేవ దళ్ అధ్యక్షుడు ప్రతాప్ చందర్, ఉప్ప సర్పంచ్ నర్సింగరావు, సీనియర్ నాయకులు వెంకట్‌గౌడ్, మంగలి శ్రీను, ధర్మరాజు, నారాయణ, బాలమల్లు, బ్రహ్మం, సిద్దులు, దర్గా శేఖర్, భాను, మహేష్, ప్రభాస్, కనకయ్య, ఐలయ్య సుధాకర్, రెడ్డమైన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనుల ప్రారంభం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను శనివారం జడ్పీటీసీ పైతర మీనాక్షి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకుడు పైతరసాయి కుమార్, మాజీ ఎంపీపీ చంద్రన్న, బిఆర్ఎస్ మండల యువ నాయకుడు తాటిపల్లి మల్లేశం, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంగమేశ్వర్, ఖమ్మం పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాణయ్య, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షుడు చంద్రన్న గ్రామ ఉపసర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి రవి, నాయకులు గంజి వీరన్న , బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరన్న, శంకరన్న , మన్నే అశోక్, దత్తు, లింగం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ -గుమ్మడిదల

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ వ్యవహారాన్ని వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు నియోజికవర్గం ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆదేశానుసారం గుమ్మడిదల మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఐటీ మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్ట నర్సింగరావు, నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం



నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవీక్లబ్ ఆధ్వ ర్యంలో పెద్ది శ్రీనివాస్, విజయ దంపతుల ఆర్థిక సహాయంతో వా రి తల్లి పెంటమ్మ జ్ఞాపకార్థం కుశాల్ నగర్ లోని పట్టణ నిరాశ్ర యుల ఆశ్రమం(వృద్ధాశ్రమం)లోని అనాథ వృద్ధులకు భోజనం అందించామని అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి తెలిపారు. కోశాధికారి తిమ్మిశెట్టి విజయలక్ష్మి (గ్రీటింగ్స్) చైర్మన్ మర్యాల వీరేశం, తిమ్మిశెట్టి వీరేశం, పెద్ది శ్రీనివాస్, విజయ పాల్గొన్నారు.

సిద్దిపేటలో అన్నమయ్య వర్ధంతి



నవ తెలంగాణ - సిద్దిపేట

శ్రీ అన్నమాచార్య సాంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల 520వ వర్ధంతి సందర్భంగా ఆధ్యాత్మిక గాయకులు అన్నమయ్య పవన్ నిర్వహణలో మోహినిపురలోని అన్నమాచార్య స్వామి విగ్రహానికి అభిషేకం, అర్చన నిర్వహించారు. సాయంత్రం 7 గంటలనుండి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మంటపంలో ప్రముఖ గాయకుడు అన్నమయ్య పవన్ తో పాటు వారి శిష్య బృందం వీనుల విందుగా శ్రీమత్వదీయ అంటూ అన్నమాచార్య స్వామిని స్తుతిస్తూ ప్రార్థన శ్లోకంతో సంకీర్తన గానం చేశారు.

ముత్యంరెడ్డి హయాంలో అభివృద్ధి



నవ తెలంగాణ- దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో దుబ్బాక ఆత్మగౌరవ యాత్రను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా ప్రజల కష్టాలను ఇంటింటికి తిరుగుతూ మీకు నేను అండగా ఉన్నానంటూ ఓదార్చారు. ముత్యంరెడ్డి ఎమ్మెల్యేగా అభివృద్ధి చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టర్లకే పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో దశరథ రెడ్డి పడాల మల్లేశం ఎంపీటీసీ స్వామి ఎంపీటీసీ రాములు, బండారు లాలయ్య యాదవ రెడ్డి , తాజా మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ గ్రామ ప్రజలు యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ- కొండాపూర్

అకాలవర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజయ్య తెలిపారు. మండ లంలోని మునిదేవునిపల్లి, కోనాపూర్, మాచెపల్లి గ్రామాల్లో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మూడు రోజులుగా కుస్తున్న వర్షాలతో జొన్న, మొక్కజొన్న, కూరగాయ పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు, సంఘం నాయకులు గోపాల్, వెంకన్న, శీను, సురేష్ ,వెంకటరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గోపాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ అసమర్థతోనే టీఎస్పీఎస్సీ పేపర్ లీక్



నవతెలంగాణ రాయపోల్

ప్రభుత్వ అసమర్థత నిర్లక్ష్యంతోటే టిఎస్పిఎస్సి ప్రశ్నాపత్రం లీకేజీ అయ్యిందని తెలుగుదేశం పార్టీ దుబ్బాక ఇన్చార్జి ఇల్లెందుల రమేష్ గుప్తా అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ల ఆదేశాల మేరకు గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండంగా చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల రూపంలో ప్రచురించి ఆదివారం పల్లె పల్లెకు తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా రాయపోల్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ అధ్యక్షులు ఆకుల రాములు, టిడిపి రాయపోల్ మండల అధ్యక్షులు కూరాకుల మహేష్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పులి గారి రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు రాహుల శంకర్ గౌడ్, అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షులు జీడిపల్లి లింగం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పెంబర్తి భాస్కర్, నగర పంచాయతీ అధ్యక్షులు ర్యాకం రవీందర్, దౌల్తాబాద్ ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల నర్సింలు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి పంచాతీయ కార్యదర్శుల విజ్ఞప్తి



నవ తెలంగాణ మునిపల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని టీపీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీరుడి రాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని బుదేరా చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఏప్రిల్ 12న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం ముగియనుందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీసుకాలంగా పరిగణలోకి తీసుకుంటూ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జేపీలను రెగ్యులరైజ్ చేస్తే 9 వేల కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు.

మంత్రిని కలిసిన కొల్లురు ఎంపీటీసీ



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం కొల్లూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ జ్యోతి స్వామి ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావును కలిశారు. గ్రామంలో జరిగే బీరప్ప కల్యాణానికి రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. గ్రామ అభివృద్ధి పై ఎంపీటీసీ జ్యోతి స్వామితో మంత్రి చర్చించారు. కొల్లూరు గ్రామం మంత్రి దత్త గ్రామం కావడంతో బీరప్ప కళ్యాణానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాల్లో ఇంటింటికి తెలుగుదేశం



నవతెలంగాణ-దౌల్తాబాద్

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం మేరకు ఆదివారం మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇల్లెందుల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో శేరిపల్లి, బంధారం, హైమాద్‌నగర్, నర్సంపల్లి, ముభారస్ పూర్ గ్రామాలలో ఇంటిఇంటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమేష్ గౌడ్,,మహేశ్,నర్సింలు, నారాగౌడ్,స్వామి,శ్రీను,ఆకుల రాములు,ర్యాకం రవిందర్, రాగుల శంకర్ గౌడ్, పెంబర్తి భాస్కర్,జీడిపల్లి లింగం,సిద్దుల ఎల్లయ్య ,జహంగీర్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి ఎమ్మెల్యే పూజలు



నవ తెలంగాణ జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని కొడకంచి, ఖాజీపల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన మల్లికార్జున స్వామి కల్యాణం, జాతర మహోత్సవ కార్యక్రమాలకు పటాన్చెరు నియోజకవర్గం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి కరుణ కటాక్షాలతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెంట సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ ,బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్,కొడకంచి సర్పంచ్ శెట్టి శివరాజ్ ,మాజీ సర్పంచ్ శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్,బత్తుల మహేష్, ఖాజిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని శనివారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్యాధికారి సూర్యప్రకాశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యా వ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పొరపాట్లు లేకుండా మూల్యాంకనం చేసి కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మూల్యాంకనం ఈనెల 20 నుంచి ఏప్రిల్ 8 వరకు 4 విడతలుగా కొనసాగుతుందని చెప్పారు. 20న సంస్కృతం, 1న ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, సివిక్స్ 3న ఫిజిక్స్, ఎకనామిక్స్, 5న కెమిస్ట్రీ, హిస్టరీ, 8న జువాలజీ, బాటనీ, కామర్స్ సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఓ జనరల్-1, బాలుర కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, సిసిట, మిరుదొడ్డి ప్రిన్సిపాల్ కూచంగారి శ్రీనివాస్, ఏ సి ఓ పార్సిల్-1 సివిక్స్ లెక్చరర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
సోమవారం 20 మార్చి 2023

గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు అందుకున్న బంగారు రాజు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ డిపార్టుమెంటులో 18 సంవత్సరాలుగా అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జంపన్న బంగారు రాజుకు డాక్టరేట్ అవార్డు లభించింది. దీంతో జేఎన్‌టీయూ హెచ్ కన్వికేషన్‌లో తెలంగాణ గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా బంగారు రాజు డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. తనకు ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని బంగారు రాజు తెలిపారు. ఈ అవార్డు అందుకున్న బంగారు రాజును బీవీఆర్ఐటీ యాజమాన్యం అభినందించారు.

ముదిరాజుల సంక్షేమం కోసం పాటుపడుతున్న కేసీఆర్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ముదిరాజ్‌ల అభ్యున్నతి, సంక్షేమం కోసం అహర్నిషలు పాటుపడుతున్నట్టు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పేర్కొన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను హైదరాబాద్‌లోని ఆయన గృహంలో మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్‌తో కలిసి ముదిరాజ్ నాయకులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ముదిరాజ్ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పార్టీ నాయకులు కూచారం నరేష్‌ముదిరాజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా యువత స్వచ్ఛభారత్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామ స్వచ్ఛత, అభివృద్ధే లక్ష్యంగా యువత చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలలో అవగాహనను పెంచుతున్నాయి. తూప్రాన్ మండలం మల్క్యాపూర్‌లో మేకిన్ మల్క్యాపూర్ యూత్ స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ పలువురికి ఆదర్శంగా నిల్చింది. అలాగే మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం 257 వారాలకు చేరుకుంది. ఆదివారం రోజు గ్రామంలోని రెండవ వార్డులో వర్షాలకు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు మొక్కల వద్ద పాదులను సరిచేసి వాటి సంరక్షణ చేపట్టారు. గత 257 వారాలుగా నేచర్ ఐకాన్ యూత్ చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాలు మండలోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో నేచర్ ఐ కాన్ యూత్‌తో పాటు వారికి సహాయంగా చిన్నారులు సైతం స్వచ్ఛ భారత్‌లో పాల్గొని శుభ్రం చేస్తున్నారు. అలాగే నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు పలు ప్రభుత్వ పథకాలతో పాటు గ్రామంలో ప్లాస్టిక్ నిషేదం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు.

మల్లన్న దేవుని దీవెనలు అందరిపై ఉండాలి

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మల్లన్న దేవుని దీవెనలు ప్రజల అందరిపై ఉంచాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలో యశ్వంతరావుపేట గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. గ్రామస్తులు గుడ్డముల రాజా గౌడ్, జొన్నవాడ సురేష్ గుప్తా, ఎంపీటీసీ అడువయ్య, యాదవ సంఘం సభ్యులు శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. మల్లన్న దేవుని మహిమలు గొప్పవని సబ్బండ వర్గాలకు దీవెనలు ఉంటాయన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రానున్న వర్షాకాలంలో పంటలు సమృద్ధిగా పండి ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరానన్నారు. చుట్టుపక్కల గ్రామస్తులు తండోపతండాలు వచ్చి జాతరలో పాల్గొన్నారు

రైతుల పక్షపాతి శ్రీధర్ గుప్తాపై ఆరోపణలు సరికాదు

రైతులకు అండగా ఉన్న శ్రీధర్ గుప్తాను దొంగ అంటే సహించేది లేదు
శ్రీధర్ గుప్తాకు మద్దతుగా రైతుల ధర్నా, రాస్తారోకో



నవతెలంగాణ-నర్సాపూర్

రైతులకు అండగా ఉంటున్న శ్రీధర్ గుప్తాపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, ఆయనను దొంగ అని సంబోధించడం ఎంతవరకు సమంజసమంటూ నర్సాపూర్ మండలంలోని పలు గ్రామాల రైతులు శ్రీధర్ గుప్తాకు మద్దతు పలికారు. శ్రీధర్ గుప్తాకు మద్దతుగా నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో ముక్కిపోయిన ధాన్యంతో నిరసన తెలుపుతూ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా రైతులకు అండగా ఉండి శ్రీధర్ గుప్తా ముక్కిపోయిన వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నాడన్నారు. రైతుల బాగోగులు చూస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటున్న శ్రీధర్ గుప్తాను మెదక్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రపాల్ శ్రీధర్ గుప్త లేనిపోని అసత్యపు ఆరోపణలు చేసి దొంగ అంటూ అనడం ఎంతవరకు సమంజసమని రైతులు మండిపడ్డారు. శ్రీధర్ గుప్తాను చంద్రపాల్, ఇతర రైసుమిల్లర్లు లేనిపోని వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, ఖబర్దార్ అంటూ రైతులు హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రపాల్ తనను, ఇతర అధికారులను చంపుతానని, అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. జిల్లాలో ఎన్నో రైస్ మిల్లులు ఉన్నా ఏ ఒక్క రైస్ మిల్ సైతం ముక్కి పోయిన ధాన్యము తీసుకోలేదని, రైతులకు అండగా ఉండి ముక్కిపోయిన ధాన్యము తీసుకున్న తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసిన వారికి రైతులు తగిన బుద్ధి చెప్తారన్నారు. నిజాయితీగా వ్యాపారం చేస్తున్న తనపై కొందరు ఓర్వలేక కక్షగట్టి, కొందరు మిల్లర్లు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా తనపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులు తన పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ మద్దూర్, ఆవంచ, గ్రామ రైతులు భోగ నరసింహులు, రవి, అంజయ్య చందు మైపాల్, పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ప్రవేశ దరఖాస్తు గడువు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్



రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఈ నెల 16 వరకు ఉండగా దానిని ఈ నెల 20 వరకు పొడిగించినట్టు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సద్గుణ మేరి గ్రేస్ పేర్కొన్నారు. తూప్రాన్ మండలం దాతర్‌పల్లి గ్రామ శివారులోగల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశాల కోసం పొడిగించిన గడువు నేటితో ముగుస్తుందని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల స్టడీ సర్టిఫికేట్స్, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, స్థానిక సర్టిఫికేట్లతో పాటు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20న స్థానిక మీసేవా లేదా ఆన్‌లైన్ కేంద్రాల ద్వార దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సద్గుణ మేరి గ్రేస్ తెలిపారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం చేపడుతున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల వద విదానాలు, కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విదానాలను వెంటనే విరమించుకోవాలని ఏప్రిల్ 5న చేపడుతున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జిల్లాలోని కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, గ్రామపంచాయితీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశంలు పేర్కొన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమంపై మండంలో చేపట్టిన ప్రచార రథాన్ని వారు మనోహరాబాద్ మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కులు, కార్మిక చట్టాల పరిరక్షణ, కార్మికల వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరణ, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాది హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు, పనిదినాలను 200 రోజులకు పెంచి కనీస వేతనం 600లుగా నిర్ణయించాలంటూ, రైతు పండించే అన్ని ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలుకు గ్యారంటి చేయాలని డిమాండ్ చేశారు. 60 ఏండ్లకు పైబడిన వారందరికి పెన్షన్ వర్తింపచేయాలనే తదితర డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రదాని మోధీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అనుకూల విదానం వల్ల కార్మికులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.26 వేలు, అలాగే పెన్షన్ రూ.10వేలు అందరికి చెల్లించాలని, అగ్నివథ్ స్కీమును వెంటనే రద్దు చేయాలని, పనిని కాంట్రాక్టైజేషన్ చేయరాదని వారు డిమాండ్ చేశారు. అలాగే 14 డిమాండ్‌లను కేంద్రం ప్రభుత్వం వెంటనే అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ మండల ఇంచార్జ్ అశోక్, స్వామి, అంజయ్య, మల్లేష్, షఫీ, శోభ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-చేగుంట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారిశ్రామిక క్లస్టర్ సదస్సులో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం చేగుంట మండల కేంద్రంలో ఆదివారం పారిశ్రామిక క్లస్టర్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులు, కార్మిక చట్టాలు, లేబర్ కోడ్ రద్దు, విద్యుత్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ, 26 వేలు చెల్లించాలని, అగ్నిపథ్ స్కీములు వెంటనే రద్దు చేయాలని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పేద, మధ్యతరగతి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ పారిశ్రామిక క్లస్టర్ సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షులు కే నాగేందర్ రెడ్డి, జి రామస్వామి సభ్యులు జి రామస్వామి కే నర్సింలు, ఏ పవన్, కే గణేష్ రెడ్డి, భాస్కర్ వెంకటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కౌడిపల్లి

ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని కార్మిక కర్షక జాతా జిల్లా బృందం సభ్యులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం అన్నారు. చలో ఢిల్లీ ప్రచార జాతా శనివారం నిజాంపేట మండలంలో ప్రారంభమై అన్ని మండలాలు తిరుగుతూ కౌడిపల్లి మండలానికి ఆదివారం సాయంత్రానికి చేరుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. రోజు రోజుకు నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని అన్నారు. గ్యాసు ధర, పెట్రోల్ ధరలు పెరుగుతున్నాయని వాటి భారం పేద ప్రజలపై భారం పడుతుందన్నారు. ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇళ్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అందరికీ పని భద్రత కల్పించాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ, నాయకులు లక్ష్మణ్, కార్యకర్తలు, రైతులు, కార్మికులు తదిరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నా పత్రాల లీకేజీపై భగ్గుమన్న కాంగ్రెస్

- సీఎం, మంత్రుల దిష్టిబొమ్మల దహనం
- టీఎస్‌పీఎస్‌సీ కమిటిని రద్దు చేయాలి



నవతెలంగాణ-పాపన్నపేట

టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నా పత్రాల లీకేజీ, పరీక్షల రద్దుకు నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్‌పీఎస్‌సీ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలు ఆదివారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ రైతు కమిటీ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లక్షలాది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వ్యయ ప్రయాసాలు పడుతూ కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకున్నారన్నారు. రాత్రింబవళ్ళు పరీక్షల కోసం కష్టపడి చదివి పరీక్షలు రాస్తే వారి జీవితాలతో ఆడు కుంటూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పరీక్ష పత్రాల ను లీకేజీ చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసిన సీఎం కేసీఆర్, సంబంధిత అధికారులు, సంబంధిత మంత్రులు రాజీనామా చేయాలని, టీఎస్పీఎస్సీ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గోవింద నాయక్, ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాస్, రమేష్, నాయకులు సతీష్, మధుసూదన్ రెడ్డి, ఖలీముద్దీన్, ప్రేమ్ రాథోడ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ ఆదివారం నిజాంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కన్న గారి లింగం గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ తెలం గాణలో పేపర్ లీక్ కారణంగా లక్షల మంది విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తు ఐటి శాఖ మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి, తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షు లు రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగా లు కల్పించకపోవడంతో చాలా మంది నిరుద్యోగులు ఆత్మహ త్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్పందించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు వినోద్, మైనార్టీ నాయకులు హబీబ్, సులేమాన్, మ్యాదరి రాజు, ప్రవీణ్ రెడ్డి, కాకి రాజయ్య, భూపాల్ రెడ్డి, భూమగౌడ్, రజాక్ పల్లి మాజీ సర్పంచ్ చిన్న నారాగౌడ్, మహేష్, చింతల నాగరాజ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-వెల్దుర్తి

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజ్‌ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సీఎం కేసీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పేపర్ లీకేజ్‌కు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ నోటిఫికేషన్ వేసి ఉద్యోగాల కోసం పరీక్షలు నిర్వహిస్తుండగా కేటీఆర్ దొడ్డిదారిగా పేపర్ లీకేజ్ చేస్తూ డబ్బులు దండుకోవడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. అందుకు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ మండల సేవాదళ్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, ఎద్దులపల్లి మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్, సీనియర్ కార్యకర్తలు వెంకటరెడ్డి, శేఖర్‌గౌడ్, నిరంజన్ రెడ్డి, కృష్ణ, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు



నవతెలంగాణ-కొల్చారం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం కొల్చారంలోని మెదక్- నర్సాపూర్ జాతీయ రహదారిపై ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ పేపర్ల లీకేజీలకు మంత్రి కేటీఆర్ బాధ్యత వహించి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. అదేవిధంగా గతంలో జరిగిన ఇంటర్ బోర్డు ఫలితాల వైఫల్యం, లీకేజీ వ్యవరాలపై కఠిన చర్యలు తీసుకుంటే నేడు పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ జరిగేది కాదన్నారు. ఇందుకు కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పుల్లబోయిన మల్లేశం పాల్గొన్నారు.



నవతెలంగాణ-కౌడిపల్లి

టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల తెలంగాణ విద్యార్థిని విద్యార్థులు నష్టపోతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేసి ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ పిలుపుమేరకు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్, సింగరేణి పరిశ్రమ పేపర్ లీక్, ఇంటర్ పరీక్షల పేపర్ లీక్‌లతో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తు నష్టపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్య పాలనలో తెలంగాణలో ఎంతోమంది చదువుకున్న యువతీ యువకులు భవిష్యత్తు కోల్పోతున్నారని ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి చదువుకున్న వారికి నిరాశ చూపకుండా సరైన పద్ధతిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 9 సంవత్సరాలు అధికార పార్టీలో ఉంటూ ఉద్యోగ నియామకాలు లేక విద్యార్థులు కంపెనీలలో, వ్యవసాయం చేస్తూ నిరుత్సాహంగా మిగిలిపోయారన్నారు. ఇప్పటికైనా కొత్తగా పరీక్షలు పెట్టి నియామకాలు విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గంటపాటు బస్టాండ్ వద్ద ధర్నా రాస్తారోకో చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ధన్సింగ్, అరవింద్ కుమార్, కొండపురం రమేష్, రాయలపూర్ శ్రీనివాస్ గౌడ్ పాషా, వీరాగౌడ్ నర్సింలు తదితరులున్నారు.



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రశ్నపత్రాల లీకేజీపై టీపీసీసీ అధ్యక్షులు ఆదేశాల మేరకు నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ పేరుతో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకుల జీవితాలతో ఉద్యోగాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మోసం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం



నవతెలంగాణ-కౌడిపల్లి



యువకుడు ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న సంఘటన కౌడిపల్లి మండల పరిధి ధర్మసాగర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ధర్మసాగర్ గ్రామానికి చెందిన దర్శనం నరహరి వసంత దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు దర్శనం శ్రీపాల్ సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి మొక్కజొన్నకు వేసే గుళికలను థమ్సప్ బాటిల్లో కలుపుకొని ఊరి చివరగా ఉన్న అడవి ప్రాంతాల్లోకి వెళ్లి సేవించాడు . అనంతరం శ్రీపాల్ తన అన్న శ్రీకాంత్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. శ్రీకాంత్ అందుబాటులో లేకపోవడంతో శ్రీపాల్ స్నేహితులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి శ్రీపాల్‌ను హుటాహుటిన కౌడిపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఇక్కడ చికిత్స అనంతరం ప్రైవేటు వాహనంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న పట్లూరి ఫౌండేషన్

- ఎన్‌ఆర్‌ఐ బాలక్రిష్ణారావును అభినందిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని కంచన్ పల్లి గ్రామానికి చెందిన ఎన్నారై బాలక్రిష్ణారావు పట్లూరి ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో నూతనంగా నిర్మించిన శ్రీ శీతల మాత సహిత రేణుకాంబ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్లూరి ఫౌండేషన్ అధినేత పట్లూరి బాలక్రిష్ణారావు తన తల్లిదండ్రులు రామచంద్రరావు , అమృత భాయ్‌ల జ్ఞాపకార్థం వారి సొంత వ్యవసాయ భూమిలో నూతనంగా శ్రీ శీతల మాత సహిత రేణుకాంబ ఆలయం నిర్మించారు. ఈ ఆలయంలో పోచమ్మ ఎల్లమ్మ విగ్రహాలను గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టు రాములు శర్మ వైదిక నిర్వాహకులు దేశాయిపేట రాజమౌళి శర్మ వేద పండితుల వేదమంత్రాల నడుమ అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవంలో భాగంగా ఆదివారం విగ్రహ మూర్తి ప్రతిష్టాపనోత్సవం, కాలన్యాసం, బలి ప్రధానం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠించిన విగ్రహమూర్తులకు వస్త్రాలంకరణ, ఆహరణాలంకరణ నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలను పండితులు జరిపించి కుంకుమార్చన గావించారు. ఈ ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థల ఆలయ నిర్మాణదాత పట్లూరి బాలక్రిష్ణారావు, ఆయన సతీమణి రాధ, పట్లూరి ఫౌండేషన్ సభ్యులు తిరుపతిరావు, శ్రీదేవి, లింబాద్రి, శశికళ, గ్రామ సర్పంచ్ రజిని సుధాకర్, ఎంపిటిసి శివకుమార్ యాదవ్, గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.













ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి యువకుడు మృతి



నవతెలంగాణ-మర్కుక్ : ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న మురికి కాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. మర్కుక్ గ్రామానికి చెందిన బల్ల ప్రవీణ్(24) శనివారం రాత్రి గౌరారం నుంచి మర్కుక్ వస్తున్న క్రమంలో గ్రామంలో ఉన్న పశువైద్యశాల ముందు బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న మురికి కాలువలో పడి మృతి చెందాడు. ఆదివారం తెల్లవారుజామున స్థానికులు గమనించి గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌కు సమాచారం అందజేశారు. దీంతో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ మర్కుక్ ఎస్ఐ హరిశ్‌కు సమాచారం ఇచ్చాడు. మర్కుక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సాయంత్రం మర్కుక్‌లో అంత్యక్రియలు నిర్వహించారు.



పోరాటాల ద్వారానే మహిళ హక్కులను సాధించుకోవాలి

మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : పోరాటాల ద్వారానే మహిళలు హక్కులను సాధించుకోవాలని భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన పిలుపునిచ్చారు. ఆదివారం హుస్నాబాద్ సీపీఐ భవన్‌లో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయకుండా నేటి పాలకులు విస్మరిస్తున్నారని ఆరోపించారు. శ్రామిక మహిళలు శ్రమ దోపిడికి బలవుతున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లని డిమాండ్ చేశారు. రోజురోజుకీ మహిళలపై హత్యలు, అత్యాచారాలు, మానభంగాలు, లైంగిక వేధింపులు, హింస రక రకాలుగా వేధించబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ డాక్టర్ ప్రీతి కేసుని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేయాలని, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కేసులు సమాజంలో పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరారు. కనుకుంట్ల శంకర్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పిల్లి రజిని, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లింగాల మమతా, నిర్మలా, స్వాతి, రాయిగళ్ళ శోభా, సంగీత, మంజులా, రమాదేవి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మద్దూరు



గ్రూప్ వన్ ప్రశ్నపత్రం లీక్‌తో నాకేం సంబంధం లేదని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అనడంతో మద్దూరు దూళ్మిట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవుల ఆధ్వర్యంలో దూళ్మిట్ట మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అనంతరం వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు కష్టపడి చదివి గ్రూప్ వన్ పరీక్షలు రాస్తే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పిఏ గ్రూప్ వన్ ప్రశ్నపత్రాన్ని లీక్ చేయడంలో ప్రభుత్వం హస్తం ఉందని ఆరోపించారు. విద్యాశాఖపై అవగాహన లేని సబితా ఇంద్రారెడ్డిని విద్యాశాఖ మంత్రిని చేయడం సిగ్గుచేటన్నారు. అలాంటి మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా కాలయాపన చేసి, చివరకు ఎన్నికలు సమీపిస్తుండడంతో ఉద్యోగ నోటిఫికేషన్ వేసి, గ్రూప్ వన్ పేపర్ లీక్ చేసి, కోట్ల రూపాయలకు పేపర్లను అమ్ముకొని కేటీఆర్ కోట్ల రూపాయలు దండుకున్నారని వారు ఆరోపించారు. నిరుద్యోగులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని వారు మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో యువత ఇప్పటికైనా మేలుకోవాలని బిఆర్ఎస్ పార్టీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెల్లా శ్రీనివాస్, చెట్కూరి వెంకటేశ్వర్లు, అల్లం రాజు, దాసరి మనోజ్, బందరం సాగర్, నాచగోని మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

సామాజిక తనిఖీ బృందం గ్రామ సభ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ చౌడుచర్ల మమత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం దాదాపు వారం రోజులు పనులను పరిశీలించారు. సామాజిక తనిఖీ బృందం, నంగునూరు ప్రజాప్రతినిధులు, కూలీలు హాజరయ్యారు. ఉపాధి హామీ కూలీలందరూ ఈ పనులు చాలా బాగా సద్వినియోగం చేసుకున్నారన్నారు. మస్టర్లో, మేట్ల వలన కొన్ని చిన్న చిన్న పొరపాట్లు జరిగాయన్నారు. పార్క్, నర్సరీ, ఉపాధి హామీ రికార్డ్స్ చాలా బాగున్నాయని పేర్కొన్నారు. డోర్ టూ డోర్ సర్వే చేసినప్పుడు కూలీలు చాలా బాగా సహకరించినందున డీఆర్పీ శ్రీకాంత్ అభినందనలు తెలిపారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, టీఏ నాగరాజు, ఈసీ సర్వర్ పాషా, మాజీ ఎంపీటీసీ చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రులు రాజీనామా చేయాలి

కాంగ్రెస్ నాయకులు నిరసన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీకి అధికార పార్టీ నైతిక బాధ్యత వహిస్తూ మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఆదివారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రుల ఫ్లెక్సీని దగ్ధం చేశారు. టీఎస్పీఎస్సీ పరీక్షలు రాసిన విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ టీపీసీసీ మెంబర్ లింగమూర్తి, యాదవ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, వెన్నరాజు, హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ వల్లపు రాజు, పున్న సది లావణ్య, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు భువనగిరి రజిత, పచ్చిమట్ల రాధక్క, కమలమ్మ, పోతుగంటి బాలయ్య, గాజుల చంద్రయ్య,, ఎదునూరి సుధాకర్, వేల్పుల సంపత్, పంపరి సంపత్, విద్యాసాగర్, బూరుగు సతీష్, గణేష్ రమేష్ నాయక్, పున్న రంజిత్, రమేష్, విశ్వతేజ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించాం

మండల వ్యవసాయ అధికారి మోహన్

నవతెలంగాణ-తొగుట



నష్టపోయిన పంటలను పరిశీలించామని ఆ నివేదికను పై అధికారులకు అందిస్తామని మండల వ్యవసాయ అధికారి మోహన్ అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపేట, కనుగల్, తదితరులు గ్రామాలలో వ్యవసాయ అధికారులు పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి కురిసిన వడగళ్ల వాన, గాలి, వర్షం వలన నష్ట పోయిన పొద్దు తిరుగుడు, మొక్క జొన్న పంటలను పరిశీలించామని తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు 55 ఎకరాలు పొద్దు తిరుగుడు, 70 ఎకరాలు మొక్కజొన్న పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశామని పేర్కొన్నారు. ఆ నివేదికను తక్షణమే ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు, నాయకులు పాత్కుల వెంకటేశం, రైతు బంధు సమితి గ్రామాధ్యక్షుడు బండారు స్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఊరేగింపు ఉత్సవాలు

నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండలం రాంనగర్ గ్రామంలో శనివారం రాత్రి గంగపుత్రుల కుల దైవమైన గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు నిర్వహించారు. గ్రామ సమీపంలో గల గంగమ్మ దేవాలయం వద్ద ఉదయం హోమం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం దాత తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ బట్టు సుధాకర్ రెడ్డి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఊరంతా మహిళలు బోనాలను ఎత్తుకుని ఊరేగింపులు, శివసత్తుల శిగాలు, పోతరాజుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆదివారం ఉదయం కొత్త కుండలను తీసుకవచ్చి బోనాన్ని తయారు చేసి మహిళలు నెత్తిన ఎత్తుకుని గ్రామ దేవత పోచమ్మతల్లికి నైవేద్యం సమర్పించారు. ఆడుతూ పాడుతూ గుడి చెంతకు చేరుకుని ఊరు చల్లగుండాలని పోచమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కుల పెద్దలు నర్సిములు, ఆశయ్య, నరేష్, బాల్ నర్సయ్య, మల్లేశం, రాములు, బిక్షపతి, నర్సింగరావు, కుమార్, శ్రీను, శ్రీకాంత్, రమేష్, గ్రామ సర్పంచ్ భానుప్రకాష్ రావు, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగ వెంకట్ గౌడ్ ,పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య అశోక్, ఎల్లారెడ్డి తదితరులు గంగమ్మ పోచమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు.

5వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్, ములుగు : తెలంగాణ గురుకులాల్లో 5వ తరగతి అడ్మిషన్లకు నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పెంచినట్లు సిద్దిపేట జిల్లా ములుగు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.కల్పన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తు గడువు ఈ నెల 16వ తేదీ వరకు ఉండగా దానిని ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23వ తేదీ నిర్దేశించిన పరీక్షా కేంద్రాల్లో జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పీడిత ప్రజల గొంతుక మల్లు స్వరాజ్యం

- అమె పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం
- మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నివాళులు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి











నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయ స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ నాటి దొరల, జమీందారుల వెట్టి చాకిరి విధానానికి వ్యతిరేకంగా నైజాం రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా, నేటి బూర్జువా, ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన నాటి, నేటితరం నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. 13 సం.ల వయస్సులోనే తుపాకీ పట్టి సాయుధ పోరులో పాల్గొన్నారన్నారు. బస్సులలో 50% సీట్లు కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేయించారన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు మహిళలను చైతన్య పరిచి ఆదర్శంగా నిలిచిన నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. ఆమె స్ఫూర్తితో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చైతన్యం పెంచు కోవాలని పిలుపునిచ్చారు. మల్లు స్వరాజ్యం చూపిన పట్టుదల పోరాటాల పట్ల తెగువ గొప్పదని వాటిని ఆదర్శంగా తీసుకొని ప్రతి పోరాటంలో మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి,రాళ్లబండి శశిధర్,జిల్లాకమిటి సభ్యులు చొప్పరి రవికుమార్,సింగిరెడ్డి నవీన,నాయకులు రెడ్డమైన అరవింద్, కర్రోళ్ల నవీన్,జాలిగం శిరీష, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

పీడిత ప్రజల గొంతుక వారి హక్కుల గళం మల్లు స్వరాజ్యం.భూమి భుక్తి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాలు మహోత్తరమైనవి.ఆమె పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకం"అని సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.భాస్కర్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, మాజీ శాసన సభ్యురాలు, సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు 'కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి' సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,మల్లు స్వరాజ్యం తన చిన్ననాటి నుంచే కమ్యూనిస్టు భావాలను అలవర్చుకుందన్నారు. సమరశీల ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజా పోరాటాలతో పాటు సామాజిక ఉద్యమాల్లోనూ మల్లు స్వరాజ్యం తనదైన పాత్ర పోషించారన్నారు. పెత్తందార్ల దోపిడీకి వ్యతిరేకంగా, గ్రామ పటేల్లని ఎదిరించి దొరల వద్ద పనిచేస్తున్న వారికి కూలీ రేట్ల పెంపు వంటి వాటిపై పోరాటాలు చేసి విజయం సాధించారన్నారు. నిజాం నవాబు గద్దె దిగాలంటూ తెలంగాణలో వెట్టి చాకిరి రద్దు చేయాలని, దున్నేవాడికే భూమినివ్వాలని సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం అత్యంత కీలకమైన పాత్ర పోషించారన్నారు. ఈ పోరాట ఫలితంగా తెలంగాణలోని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో భాగంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటం అనేక విజయాల్ని సాధించిందన్నారు. దీని ఫలితంగానే దేశవ్యాప్తంగా భూసంస్కరణల చట్టం, కౌలుదారు చట్టం, పౌర హక్కులను అమలు చేయడం తద్వారా ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్రాలు లభించాయని వెల్లడించారు. దేశంలో నేడు బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడేందుకు మల్లు స్వరాజ్యం పోరాట పటిమను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు తడక శ్రీనివాస్, మెరుగు రాజు, శంకర్, బాలరాజు, అల్లావుద్దీన్ ఉన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు సాయుధ పోరాట యోధురాలు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) గజ్వేల్ కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, నిరుపేదల కోసం పనిచేశారన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని తుపాకిని ఎత్తిందని నీ బాంచన్ దొర కాల్ మొక్కుతా అన్న ప్రజలను చైతన్యం చేసి తుపాకీతో పోరాటం చేసే విధంగా తయారు చేశారన్నారు. రజాకార్ సైన్యాలు చేసే దుర్మార్గాలను పాటల రూపంలో పాడి చైతన్యం చేశారన్నారు. జీవితం చివరి వరకు కష్టజీవుల పక్షాన మహిళలకు అభ్యున్నతి కోసం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రంగారెడ్డి బండ్ల స్వామి, యాదగిరి, నరసింహులు, స్వామి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయ స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి పిలుపునిచ్చారు. కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా చేర్యాల మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం దాసరి కళావతి మాట్లాడుతూ నాటి దొరల, జమీందారుల వెట్టి చాకిరి విధానానికి వ్యతిరేకంగా నైజాం రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా, నేటి బూర్జువా, ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన నాటి, నేటితరం నాయకురాలు మల్లు స్వరాజ్యం అని అన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు మహిళలను చైతన్య పరిచి ఆదర్శంగా నిలిచిన నాయకురాలు మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చైతన్యం పెంచు కోవాలన్నారు. మల్లు స్వరాజ్యం చూపిన పట్టుదల పోరాటాల పట్ల తెగువ గొప్పదని వాటిని ఆదర్శంగా తీసుకొని ప్రతి పోరాటంలో మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంగరి వెంకట మావో, పోలోజు శ్రీహరి, దాసరి ప్రశాంత్ , గొర్రె శ్రీనివాస్, రాళ్ల బండి భాస్కర్, ఆముదాల రంజిత్ రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి దొరల జమీందారుల నైజాం రాజాకారుల అరాచకాలకు వెట్టిచాకిరి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత మల్లు స్వరాజ్యమని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవిందర్ జిల్లా కమిటీ సభ్యులు బదిపడగ కిష్టారెడ్డి, అత్తిని శారదా, మండల కమిటీ సభ్యులు తాడూరి మల్లేశం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కేల్లి బాలకిషన్, నీల బిక్షపతి, సార్ల యాదయ్య, అరుట్ల రవిందర్ శ్రావణ చారి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్

నవతెలంగాణ-మద్దూరు



బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు సీఐటీయూ, అఖిలభారత రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాళ్ల బండి శశిధర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్‌లు కోరారు. ఆదివారం దూళ్మిట్ట మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు బాలయ్య, సత్యనారాయణ అధ్యక్షతన ప్రజాసంఘాల మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాళ్ల బండి శశిధర్, చొప్పరి రవికుమార్ లు మాట్లాడుతూ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల మీద విపరీతమైన బారాలు మోపుతూ నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా బడా కార్పొరేట్‌లకు కట్టబెడుతూ ప్రజల సంక్షేమాన్ని బిజెపి ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ర్యాలీని జయప్రదం చేయాలని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్యం కోసం గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి. మల్లేశం, పోతురాజు రాజు,చొప్పరి కనకయ్య, చొప్పరి మల్లయ్య, చొప్పరి రవి, కనకయ్య, కృష్ణ,ఎర్ర రవి,మల్లం భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 29 వరకు నిర్వహించబోతున్న జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ నిర్వహించబోతున్న జన చైతన్య యాత్ర కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి, పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దేశ సంపదను బడా కార్పొరేట్‌లకు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కార్మిక చట్టాలను కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా మారుస్తున్నారని విమర్శించారు. మతాల మధ్య చిచ్చు పెట్టి మతసామరస్యానికి భంగం వాటిల్లే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కుతూ దేశ సంపదనంతా కార్పొరేట్లకు, సంపన్నులకు కట్టబెడుతూ మెజారిటీ ప్రజల సంక్షేమాన్ని మరిచి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించి ప్రజలను, రైతులను, కార్మికులను, వ్యవసాయ కూలీలను, మధ్యతరగతి వ్యాపారులను, యువతను, మహిళలను చైతన్యపరచడమే ఈ యాత్ర ఉద్దేశమని తెలిపారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో మార్చి 27న జరిగే జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రె శ్రీనివాస్, స్వర్గం శ్రీకాంత్, దొండకాయల సంపత్, చిగుళ్ల చంద్రయ్య, కడారి శివయ్య, కోడెల యాదగిరి, జక్కు కనకయ్య, కడారి మల్లయ్య, జక్కు కుమార్, పెంతల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిముందు ధర్నాకు దిగిన భూబాధిత కుటుంబ సభ్యులు



నవతెలంగాణ-మిరు దొడ్డి : భూ వివాదంతో ఇంటి ముదు ధర్నాకు దిగి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ భూ బాధిత కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా ధర్నాకు దిగారు. మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో ఆదివారం భానుచందర్ ఇంటి ముందు ఉద్రిక్తత నెలకొంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కాసులబాద్ గ్రామం రాగట్ల లింగం,నందం సంబంధించిన భూమిని, అదే గ్రామానికి చెందిన తాటి భానుచందర్ ఎకరా 12 గుంటల భూమిని అక్రమంగా తమ స్వంతం చేసుకున్నారని తాటి బాను ఛందర్ ఇంటి ముందు భూ బాధితులు కుటుంబంతో కలిసి ధర్నాకు దిగారు. భానుచందర్ పరారీలో ఉన్నారని, తమ భూమి తమకు ఇచ్చేవరకు ఎన్ని రోజులైనా ఇక్కడే ఉంటామని బాధితులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే చట్టపరమైన న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.

ఆకాల వర్షం..రైతుకు ఆపార నష్టం

నేలకొరిగిన మొక్కజొన్నను పరిశీలించిన ఎమ్మెల్యే రసమయి

నవతెలంగాణ-బెజ్జంకి



ఆకాల వర్షం..రైతన్నకు ఆపార నష్టాన్ని మిగిల్చింది. శనివారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలో మొక్కజొన్న పంటలు నేరకోరుగగా పొద్దుతిరుగుడు పంటలు దెబ్బతిన్నాయి. ఆదివారం మండల పరిధిలోని వీరాపూర్, లక్ష్మీపూర్, గూడెం గ్రామాల్లో ఆకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, వరి పంటలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించారు. మండలంలోని అయా గ్రామాల్లో 1200 ఎకరాల్లో రైతులు మొక్కజోన్న పంట సాగుచేయగా 373 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని సుమారు 40 పొద్దుతిరుగుడు పంటలు దెబ్బతిన్నాయని ఏఓ తెలిపారు. అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలపై నివేదిక రూపోందించాలని రెవెన్యూశాఖ, వ్యవసాయశాఖాధికారులకు ఆదేశాలిచ్చామని, నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్టు ఎమ్మెల్యే రసమయి తెలిపారు. ఎంపీపీ నిర్మల, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు అనిత, తిరుపతి రెడ్డి, సంజీవ రెడ్డి, ఎంపీటీసీలు, ఏఎంసీ వైస్ చైర్మన్, డైరెక్టర్ లక్ష్మారెడ్డి, దీటీ రాజు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

3న మండల సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-నంగునూరు : నంగునూరు మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 23వ తేదిన ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గం.లకు నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు సమయానికి హాజరు కావాలని కోరారు. మండల స్థాయి అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు. ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరయ్యే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

తెలంగాణ వచ్చాకే తెలంగాణ ప్రాంత వాళ్లకు ఉన్నత పదవులు

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ బండ శివానంద ప్రసాద్

నవతెలంగాణ-మద్దూరు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రాంత ఉద్యోగులకు ఉన్నత పదవులు వచ్చాయని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ బండ శివానంద ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జనరల్ శివానంద ప్రసాద్ రిటైర్డ్ సిట్ ప్రొఫెసర్ డాక్టర్ సరోజన లకు ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ బండ శివానంద ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ ఉద్యోగులకు ఉన్నత పదవులు దక్కలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ఉద్యోగులకు కీలక పదవులు వస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పుట్టిన ఊరుని ఎప్పుడు మర్చిపోకుండా ఉంటానని గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భూపతి, సర్పంచ్ జీడికంటి సుదర్శన్,ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్యపిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి,ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి,కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు,బిఆర్ఎస్ మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి,ఆర్ ఐ రమేష్, జూనియర్ అసిస్టెంట్ సందీప్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరే లక్ష్మి నరసయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలకు అండగా ఉంటాం

వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలి
వ్యవసాయ అధికారులను ఆదేశించిన ఎంపీ

నవతెలంగాణ-మిరుదొడ్డి



అకాల వర్షాలతో దుబ్బాక నియోజకవర్గంలో చేతికి వచ్చిన పంటలు దెబ్బతినడం బాధాకరమని మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలు దెబ్బతిన్న విషయం తెలుసుకున్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి వెంటనే వ్యవసాయ అధికారులు క్షేత్ర పరిశీలన చేసి నష్ట వివరాలు సేకరించాలని ఆయన ఆదేశించారు. అకాల వర్షం మూలంగా దుబ్బాక నియోజకవర్గంలోని గ్రామాల్లో వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలతో పాటు పండ్లతోటలు, మామిడి తోటలు, కూరగాయల తోటలకు తీవ్ర నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల వారీగా వివరాలు సేకరించాలని ఆయన ఆదేశించారు. సాగునీటి వసతితో పాటు కరెంట్ సరఫరా ఉండటంతో పెద్ద ఎత్తున పంటలు సాగుచేశారని, నేడు పంటలు చేతికి వొచ్చిన సమయంలో దెబ్బతినడం బాధాకరమన్నారు.. రైతులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో వ్యవసాయ అధికారులు నియోజకవర్గంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఆయన వెంట ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, రామ్ రెడ్డి సిద్ది భూపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-మద్దూరు



పిడుగుపాటుతో పాడి గేదె మృతి చెందిన ఘటన దూల్మిట్ట మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దూల్మిట్ట గ్రామానికి చెందిన దుబ్బుడు శ్రీనివాసరెడ్డికి చెందిన పాడిగేదే శనివారం రాత్రి కురిసిన వర్షానికి పిడుగుపాటుకు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు పాడి గేదే మృతి చెందడంతో రూ.80 వేల నష్టం జరిగిందని బాధితుడు బోరున విలపించారు. బాధితుడైన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు

శ్రీనివాస్ రెడ్డి దీక్షకు కాంగ్రెస్ మద్దతు

నవతెలంగాణ-తొగుట



చెరుకు శ్రీనివాస్ రెడ్డి దీక్షకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి మద్దతు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్ర దౌల్తాబాద్, రాయపోల్ మండలాలు పూర్తి చేసుకొని, ఆయా మండలాల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఒక రోజు దీక్షకు మద్దతు తెలిపారు. దీక్షకు మద్దతు తెలిపిన వారిలో టీపీసీసీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, సీనియర్ నాయకులు విజపాల్ రెడ్డి, మహిపల్ రెడ్డి, గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెయింట్ పీటర్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్‌లోని తూప్రాన్ రోడ్‌లోని సెయింట్ పీటర్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ జీవితా మాస్, కరస్పాండెంట్ సెలియేర్ మాట్లాడుతూ సెయింట్ పీటర్స్ స్కూల్ స్థాపించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించామన్నారు. విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడమే ధ్యేయంగా అనుభవం ఉన్న అధ్యాపకులతో విద్యను అందిస్తూ అందరి మన్నన పొందుతూ మరింత ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సెయింట్ పీటర్స్ స్కూల్ విద్యార్థులకు విద్యతో పాటు సమాజం మీద అవగాహన,జనరల్ నాలెడ్జ్ కు సంభందించి బోధన చేస్తూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సెయింట్ పీటర్స్ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఎంఈఓ, మున్సిపల్ వైస్ చైర్మన్ జకి ఉద్దిన్,ఉపాధ్యాయులు, పి ఈ టీ లు విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు

రైతు వ్యతిరేకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-తొగుట



రైతు వ్యతిరేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని బిజెపి జిల్లా నాయ కులు కత్తుల రమేష్ అన్నారు.ఆదివారం విలేకరు లతో మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వల్ల వడగండ్ల వాన, గాలి,ప్రకృతి విపత్తు సంభవించిన సమయం లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.గత 8 సంవత్సరా ల కాలంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, కేంద్ర ప్రభు త్వం ప్రవేశ పెడుతున్న ఫసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆమలు చేయ డం లేదని ఆరోపించారు.కేవలం రైతుబంధు ముసుగులో రైతు లకు రుణమాఫీ నేటికి పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో రైతు లకు స్ప్రే పంప్స్,టార్పాలిన్ కవర్లు,డ్రిప్, సింక్లర్స్ వ్యవసాయ యాం త్రీకరణ ద్వారా కల్టి వేటర్, రోటవేటర్, ట్రాక్టర్స్ ఎన్నో రకాలుగా రైతుల కు చెందాల్సినవి ప్రయోజ నాలను అందించడం లేదని అన్నారు.ఈ కార్యక మంలో రైతులు బి.గురువయ్య,కనకయ్య,బి.కన కయ్య,సందీప్, శేఖర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల అంబెడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో టీఎస్పీఎస్సి పేపర్ లీకేజీ వ్యవహారంతో కేటీఆర్‌కు సంబంధం ఉందని ఆరోపిస్తూ కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వం రానున్న రోజుల్లో భూస్థాపితమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజి వెంకటపూర్ ఉపసర్పంచ్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు అజీజ్, రూపేష్, కృష్ణ, లోకేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

లిక్కర్ మీద ఉన్న ధ్యాస విద్యపై లేదు

మంత్రి కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్

లిక్కర్ మీద ద్యాస విద్యపై లేదని మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, కాంగ్రెస్ నాయకులు నక్క రాములు గౌడ్, గోపాల్ రావులు డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ పట్టణంలో జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వానికి లిక్కర్ వ్యాపారంపై ఉన్న వ్యామోహం నిరుద్యోగులపై లేదని రాష్ట్రం ఏర్పాటుకు జరిగినప్పటి నుంచి కేవలం ఒకే ఒక నోటిఫికేషన్ ఇచ్చి ఇందులో పేపర్ లీక్ చేసి తెలంగాణ ప్రభుత్వం తన నిజస్వరూపాన్ని చూపించారన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం తన కూతురు కవిత లిక్కర్ స్కామ్ నుంచి ఎలా తప్పించుకోవాలనే ధ్యాస తప్ప రాష్ట్ర ప్రజలకు వారు చేసిందేమి లేదని ఆరోపించారు. అంతకుముందు గజ్వేల్‌లో న్యాయవాదులు చేస్తున్న బ్లాక్ డే నిరసన కు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు.గజ్వేల్ ప్రాంతానికి వస్తున్న అభివృద్ధి పనులు సిద్దిపేట ప్రాంతానికి తరలిపోతున్నాయని వారు విమర్శించారు. గజ్వేల్‌కు మంజూరైన సబ్ కోర్టు సిద్దిపేటకు



తరలిపోవడంపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, దేవులపల్లి ఆంజనేయులు, ఈదుగాని శివుడు, సాయికుమార్, వంటేరు మల్లారెడ్డి, క్యాసారం బాబా కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

కవిత్వం తపస్సులా భావించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

కవిత్వం తపస్సులా భావించాలని, కేవలం భావాల్ని నిక్షిప్తంచేయడం ద్వారానే కవిత్వం పూర్తి కాదని, మనో నిక్షిప్తంగా ఉన్న భావాల్ని విశిష్టమైన, అభివ్యక్తితోవ్యక్తం చేయగలిగితేనే కవిత్వానికి చిక్కదనం వస్తుందని ప్రముఖ కవి, రచయిత, అనువాదకులు ఎలనాగ సూచించారు. ఆదివారం ఉదయం సిద్దిపేట శివానుభవ మంటపంలో వెన్నెల సాహితీ సంగమం ఉగాది కవి సమ్మేళనం జరిగింది. వంగరనరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన, ఈ కవి సమ్మేళనానికి ఎలనాగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కవిత్వం సమాజహితమై ఉండాలని, నిరంతరం ప్రజల పక్షం వహించాలని, ఆరచనలే చిరకాలం నిలబడతాయని, కొత్తగా కలం పట్టే సృజనకారులు జాగరూకతతో రాయాలని అన్నారు. విశిష్ట అతిథులుగా



సొప్పదండి విద్యాసాగర్, జె.రాంచంద్రరావు, కొండిమల్లారెడ్డి, అశోకరాజు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో అరవైమంది కవులను"డా.సామలసదాశివ," ఉగాది పురస్కారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్కపెల్లియాదగిరి, మోరమోహన్, మహెందర్, మహిపాల్, యేసురాజు, ఉప్పలపద్మ, బాలసరస్వతి, ఉమాశంకర్, రాజు, ప్రవీణ్, కవులు, రచయితలు, రచయిత్రులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ద్వారా యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంబేద్కర్ చౌరస్తాలో 49 జట్లకు ఆదివారం కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. యువత ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువతో ఫౌండేషన్ చైర్మన్ వంశీధర్ రావుని సన్మానించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల వంశీధర్ రావు మాట్లాడుతూ తాను సిద్దిపేటలో చదివే రోజుల్లో క్రికెట్ అంటే ఎక్కువగా మక్కువ ఉండేదని క్రికెట్ అంటే చాలా ఇష్టమని, యువత క్రికెట్ రాణించేందుకు ప్రోత్సహించేందుకే కిట్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. క్రీడల్లో రాణించేందుకు చదువు పట్ల ఆసక్తి కనబరిచేందుకు ఫౌండేషన్ ఎప్పుడు విద్యార్థులకు యువతకు తోడుగా ఉంటుందని, ఎల్లవేళలా ఫౌండేషన్ ద్వారా యువతకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉప సర్పంచ్ దాసరి చంద్రకళ రవి , సురేందర్ గౌడ్, సిద్దుల సంపత్, గిరి,సుభాష్ పాల్గొన్నారు.

అకాల వర్షానికి భారీగా పంట నష్టం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అకాల వర్షానికి అధిక పంట నష్టమైనట్లు జిల్లా యంత్రాంగానికి నివేదిక పంపామని గజ్వేల్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఆదివారం గజ్వేల్ మండలంలోనష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి గజ్వేల్ మండల పరిధిలోని పిడిచెడ్, క్యాసారం, అహ్మదీపూర్ గ్రామాలలో 63 ఎకరాల్లో పంట నష్టమైనట్లు గుర్తించామన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి జిల్లా యంత్రాంగానికి నివేదిక సమర్పిస్తామన్నారు. శనివారం



రాత్రి కురిసిన వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించఢం జరిగిందని, ఈ సమయంలో అకాల వర్షం కురవడం రైతులకు ఎంతో నష్టాన్ని కలిగించిందని పేర్కొన్నారు.మండలంలొ దాదాపుగా 63 ఎకరాలలో మొక్కజొన్న పంటలకు నష్టం జరిగిందని ప్రాథమిక నివేదిక జిల్లా యంత్రంగానికి పంపించామని తెలిపారు.

ఖర్జూర మొక్కలు నాటిన సర్పంచ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహ్మదాపూర్ గ్రామంలోని లింగాలకొండ వద్ద గల సర్వే నెంబర్ 202 గల ప్రభుత్వ భూమిలో మహమ్మదాపూర్ గ్రామ సర్పంచ్ పిట్టల సంపత్ హరితహారం లో 1000 ఖర్జూర మొక్కలను నాటారు. గతంలో నాటిన మొక్కలను కొందరు వ్యక్తులు తమ ఉద్దేశ్య పూర్వకంగా చెట్లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. తొలగించిన మొక్కల స్థానంలో మళ్లీ మొక్కలు నాటినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలనీ హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో శ్రీ మహా లింగేశ్వర స్వామి పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే తనవంతుగా రూ.2.86 లక్షలవిలువగల సలకా, సిమెంట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేష్ పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరాహార దీక్షకు మద్దతు

నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్‌లో ప్రస్తుతం ఉన్న కోర్ట్ శిథిలావస్థకు గురయ్యిందని సబ్ కోర్టు మంజూరు చేయాలని న్యాయవాదులు చేస్తున్న దీక్షకు ఆదివారం గజ్వేల్ నియోజకవర్గ కో కన్వీనర్ బండారు మహేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడిగా కొనసాగుతున్న గజ్వేల్ కోర్టు నిర్లక్ష్యానికి గురవుతోందని , ఇప్పటికే సబ్ కోర్టు ఏర్పాటు కావలసిన గజ్వేల్ ను కాదని సిద్దిపేటలో ఏర్పాటు చేయడం ఎంత మాత్రం శ్రేయస్కరం కాదన్నారు. సబ్ కోర్ట్ తెప్పిస్తామని హామీ ఇచ్చిన గజ్వేల్. బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ నాయకులు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు పెండ్యాల శ్రీనివాస్ పంజాల అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు మైస విజయ్ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ (ఢిల్లీ) నాయకులు ఆనంద సాయి గౌడ్ ప్రశాంత్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-కోహెడ

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చెంచల్ చెర్వు పల్లి, కూరేళ్ల గ్రామాలలో శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న, మామిడి, వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచల్ చెర్వు పల్లి గ్రామంలో కౌలు రైతు కొంత భూమిని కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంట వేస్తే చేతికందే సమయంలో వడగండ్ల వానతో రైతు సుమారు రూ. 70 వేల వరకు నష్టపోయాడని అన్నారు. అలాగే కూరేళ్ల గ్రామంలో వడగండ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. మామిడి పంటతో పాటు పూత నేలపాలై రైతు బోరున విలపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న, వరి ,మామిడి ప్రొద్దుతిరుగుడు, కూరగాయ పంటల నష్టాన్ని సర్వే చేయించి నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు భీంరెడ్డి తిరుపతి రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు రాచురి శ్రీనివాస్, నంగునూరు శ్రీనివాస్ సంజీవరెడ్డి బండారి రాజయ్య, గాజ కృష్ణమూర్తి తోట వెంకన్న, చేపూరి తిరుపతి, బండారి సంతోష్, తోట రాజవ్వ, పాల్గొన్నారు.

నష్టపోయిన పంటల వివరాల సేకరణ

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి పంటలు బాగా నష్టపోయినట్లు మండల వ్యవసాయ అధికారి వసంతరావు ఆదివారం తెలిపారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో కురిసిన వర్షానికి పంటలు నష్టపోయి నేలమట్టమైనట్లు తెలిపారు. వరి, మొక్కజొన్న, కూరగాయ పంటలు నష్టపోయినట్లు గుర్తించామన్నారు. మొక్కజొన్న - 118 ఎకరాలు, వరి - 56 ఎకరాలు, కూరగాయ తోటలు - 187 ఎకరాలు నష్టపోయినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. పై నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందించనున్నట్లు తెలిపారు.

5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

నవ తెలంగాణ మిరు దొడ్డి

తెలంగాణ గురుకుల పాఠశాల 5వ తరగతికి చెందిన ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువును ఈనెల 20 తేదీ వరకు పొడిగించినట్లు మిరుదొడ్డి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డి. సుజాత పేర్కొన్నారు. ఇంత వరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులెవరైనా ఉంటే త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.